అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు

మాట్లాడుతున్న జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి భగవాన్‌రెడ్డి

- మంచిర్యాల డీఎఫ్‌వో భగవాన్‌రెడ్డి

జైపూర్, జనవరి 28 : జిల్లాలో విస్తరించి ఉన్న అడవులు, ప్లాంటేషన్లలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, అందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని మంచిర్యాల జిల్లా అగ్నిమాపక అధికారి(డీఎఫ్‌వో) భగవాన్ రెడ్డి పేర్కొన్నారు. జైపూర్ అటవీప్రాంతంలోని వాచ్ టవర్ వద్ద మంగళవారం అటవీ, అగ్నిమాపక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంచిర్యాల, చెన్నూర్ అటవీ డివిజన్లు, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్‌డీసీ) చెందిన సిబ్బందికి అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంచిర్యాల, చెన్నూర్ డివిజన్ల అటవీ అధికారి కే సర్వేశ్వర్‌తో కలసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. అటవీ శాఖకు పూర్తి సహకారం అందిస్తూ అడవుల రక్షణకు కృషిచేస్తామన్నారు. వేసవి కాలం ముగిసే వరకు అడవులు కాలిపోకుండా నివారణ చర్యలు తీసుకుంటూ అంకితభావంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారులు రత్నాకర్ రావ్, శివకుమార్, సదానందం, అప్పలకొండ, కే అనిత, సుభాష్, టీజీఎఫ్‌డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేశ్ కుమార్, మంచిర్యాల ఫైర్ స్టేషన్ అధికారి రమేశ్ బాబు, అటవీ, అగ్నిమాపకశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఈత కొలనుల నిర్వహణలో సింగరేణి నిర్లక్ష్యం

మాట్లాడుతున్న ఏఐటీయుసీ నాయకులు

మందమర్రి, జనవరి 28 : మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాల్లో ప్రజల సౌకర్యార్థం సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈత కొలనుల నిర్వహణపై యాజమాన్యం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ ఆరోపించారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ఈత కొలనుల్లో ఫిల్టరేషన్ లేకపోవడం వల్ల నాచు పేరుకుపోయి, నీరు ఆకుపచ్చ రంగులోకి మారిందన్నారు. ఈతకు వచ్చేవారు చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు.

ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి

రమేశ్

చెన్నూర్ టౌన్, జనవరి 28: రెండు నెలలుగా తన భర్త మగ్గిడి రమేశ్ (55) కనిపించడంలేదని, ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని వసుధ కోరారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నూర్ పట్టణానికి చెందిన రమేశ్ కూరగాయల విత్తనాలను విక్రయిస్తుంటాడు. గత నవంబర్ 27న విత్తనాల కోసం మంచిర్యాలకు వెళ్లా డు. ఇప్పటి వరకు తిరిగిరాలేదు. మరుసటి రోజే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రమేశ్ కనిపిస్తే 90101 65662 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నది. కాగా, కేసు ఫైల్ చేశామని, అన్ని పోలీస్టేషన్లకు సమాచారం పంపించామని చెన్నూర్ పట్టణ సీఐ రవీందర్ తెలిపారు.

ఎంపీడీవోగా సుధాకర్ రెడ్డి

చింతలమానేపల్లి, జనవరి 28: మండల పరిషత్ కార్యాలయంలో ఎఫ్ ఏసీ ఎంపీడీవోగా సుధాకర్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. చింతలమానేపల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డికి అదే మండలంలో ఎఫ్ఏసీ ఎంపీడీవోగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డిని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది శాలువాతో సన్మానించారు.

ఓపీఎస్ పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

తిర్యాణి, జనవరి 28: ఓపీఎస్ పెన్షన్ విధానాన్ని పునరిద్ధరించాలని పీఆర్‌టీయూటీఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పీఆర్‌టీయూటీఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్ సూర్యప్రకాశ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు, లేవన్ కుమార్, దత్తుమూర్తి, సోమ శేఖర్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

రామరావుపేట వద్ద దారి సమస్యను ఆర్డీవోకు వివరిస్తున్న గ్రామ రైతులు, యువకులు

రోడ్డును పరిశీలించిన ఆర్డీవో

జైపూర్, జవవరి28: మండలంలోని రామారావుపేట గ్రామస్తులు గోదావరికి వెళ్లే దారిని ఇందారం ఓపెన్‌కాస్టు అధికారులు మూసివేయడంపై గ్రామస్తులు ఆందోళన చేయగా, మంగళవారం మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. పాత రహదారి సమీపంలో ఓబీ డంపులు ఉండడం, భారీ వాహనాలు నడుస్తున్నందున ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని, అందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందని తెలిపారు. కాగా, ఆ దారి తమకు ఉపయోగపడదని, పాత దారినే కొనసాగేలా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. జైపూర్ పవర్‌ప్లాంటుకు వేసిన రైల్వే ట్రాక్ పక్క నుంచి గ్రామానికి శాశ్వతంగా రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి దాటవేశారని, దానిని పునఃరుద్ధరించాలని కోరారు. దీంతో పాటుగా గోదావరి వైపు, గోదావరి ఆవల ఉన్న పొలాల వైపు రైతులు వెళ్లేలా పాతరహదారిని కొనసాగించాలని లేకపోతే ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. స్థానికుల అభిప్రాయాలు విన్న ఆర్డీవో.. కలెక్టర్‌కు విషయాన్ని విన్నవిస్తానని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ వనజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోరు వేశారు.. గుంత మరిచారు

- ఇష్టారాజ్యంగా కేసింగ్.. చుట్టూ కుంగి కాంగ్రీట్
- పొంచి ఉన్న ప్రమాదం

బోర్ వద్ద ఏర్పడిన గుంత

నెన్నెల, జనవరి 28 : నెన్నెల మండల కేంద్రంలోని దసిలికుంట వద్ద వేసిన బోరుతో ప్రమాదం పొంచి ఉన్నది. ఆ బోరు చుట్టూ పెద్ద గుంత ఏర్పడింది. బోరు వేసి రెండు నెలలు కావస్తున్నా.. పూర్తిస్థాయిలో కేసింగ్ వేయలేదని, సిబ్బందితో గొడవకు దిగడంతో ఇష్టారాజ్యంగా వేసి వెళ్లిపోయారని స్థానికులు అంటున్నారు. డ్రిల్ చేసిన గుంతలో కేసింగ్ వేసిన తర్వాత, చుట్టూ కాంక్రీట్ గానీ, గులక రాళ్లతో గానీ నింపాలి. ఇక్కడ నామమాత్రంగా 20 ఎంఎం కాంక్రీట్ వేసి, కాంట్రాక్టర్ చేతులు దులుపుకొన్నాడు. నెల తర్వాత కేసింగ్ చుట్టూ కాంక్రీట్, మట్టి లోతుగా కుంగిపోయింది. సుమారు రెండు నుంచి మూడు ఫీట్ల వెడల్పుతో పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులెవరూ ఇప్పటివరకు రాలేదు. చాలాచోట్ల బోరు గుంతల్లో పడి చిన్నారులు మృతి చెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రమాదమూ సంభవించకముందే అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

SUPER HIT...

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.55PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55PM
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 1.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.55PM
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ 11.00PM
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 10.55PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 1.35PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 7.05PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.40PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.15PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 4.00PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.40PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.40PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.15PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 1.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.55PM
Cinépolis సుధ - శాలిబండ 2.10PM
Cinépolis టీఎస్ఆర్ ఎ/సి - కొంపల్లి 4.20,11.00PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.35PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.35PM
ASIAN సిటీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,10.30PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.40PM
GPK జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45AM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.05PM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.00,7.40PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40PM
ఎఎంఆర్ - మౌలాలి 10.40AM
మీరజ్ సినిమాస్ - బిలీనుశీనగర్ 10.30PM
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ 4.40PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.20PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35PM
జెపి ఎ/సి - చందానగర్ 1.45,10.40PM
పివిఆర్ యస్ఆర్ - వరంగల్
పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్
పివిఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్
ఎబిఆర్ సినిమాస్ - కరీంనగర్
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
SVC జెమిని - మంచిర్యాల
SVC వెంకటేశ్వర - గద్వాల్
మీరజ్ ఎ/సి - రాయచూర్